మెరుగైన సేవలు అందించేందుకే "జిఐఎస్ సర్వే"

-జిహెచ్ఎంసి పరిధిలోని ఆస్తులన్నీ మ్యాపింగ్ సర్వే పూర్తయ్యాక ప్రతి ఇంటికి డిజిటల్ బోర్డు

-తద్వార నగర వాసులుకు పలు ప్రయోజనాలు

-జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అమ్రపాలి, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష

హైదరాబాద్,ఆగస్టు 8,ప్రభాతవార్త: నగరవాసులకు మెరుగైన సేవలు అందించడానికి పట్టణ ప్రణాళిక, వనరుల నిర్వాహణను మెరుగు పరచడంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో జిఐఎస్ స్వే ఎంతగానో ఉపయోగపడుతుందని జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట తెలిపారు. గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ స్నేహా శభరీష్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించి, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జిఐఎస్) గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని దేశానికి మోడల్‌గా రూపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. అందులోభాగంగా అర్బన్ ప్లానింగ్, రిసోర్స్ మేనేజ్మెంట్ మెరుగపరచడానికి జిహెచ్ఎంపి పరిధిలోని అన్ని ఆస్తులు, యుటిలిటీస్ మ్యాప్ చేయడానికి ఇంటిగ్రేటెడ్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో జిహెచ్ఎంసి మొత్తాన్ని డ్రోన్ సర్వే ద్వారా రికార్డు చేస్తున్నారని దీంతో ప్రభుత్వ భూములు, చిన్నపెద్ద రోడ్లు, చెరువులు, సరస్సులు అన్నింటితో కలిసి సిటీమొత్తం మ్యాపింగ్ జరుగుతుందన్నారు. దాదాపు 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల హైదరాబాద్ మహానగరంలో రెసిడెన్షియల్ ,కమర్షియల్ భవనాలతో కలిపి సుమారు 19లక్షల 43వేల నిర్మాణాలు ఉన్నట్లు తెలిపారు. అందులో కమర్షియల్ 2.7 లక్షల గృహాలు ఉన్నాయని తెలిపారు.

ప్రతిఇంటికి డిజిటల్ బోర్డు..

జిఐఎస్ సర్వే పూర్తయిన తర్వాత ఇంటింటికి డిజిటల్ డోర్ నెంబర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిఐఎస్ డిజిటల్ బోర్డు ప్రతిఇంటి ఎదుట ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ప్రభుత్వ సేవలను ఇంటివద్ద నుంచే పొందే వీలుంటుందన్నారు. ఉదాహరణకు తమ కాలనీలల్లో ఎక్కడైనా సమస్యలున్నా..జణన, మరణన ధ్రువీకరణ పత్రం, ఆస్తులు మ్యూటేషన్, ఇతర సేవలను నేరుగా ఇంటివద్ద నుంచే పొందవచ్చునని వివరించారు. విపత్తుల సమయంలో, ప్రమాద సంఘటనల్లో ప్రజలు త్వరగతిన సేవలు పొందే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రకృతి వైపరిత్యాలు, ప్రమాదాలు జరిగినప్పుడు ఆయా అధికారులు వేగవంతంగా స్పందించి నేరుగా వెళ్లి సేవలు అందించగల వీలుంటదన్నారు. అదేవిధంగా ప్రభుత్వ స్థలాలు ,చెరువులు ,కుంటలు కబ్జాలకు గురకాకుండా నిఘా ఉంటుందని ఆమె తెలిపారు.

ఇప్పటికే ఐదు సర్కిళ్లలో ప్రారంభం...

జిహెచ్ఎంసిలోని ఐదుసర్కిళ్లలో హైదర్‌నగర్, మియాపూర్, చందానగర్, కె.పి.హెచ్‌బి కాలనీ, ఉప్పల్, హయత్‌నగర్‌లలో జిఐఎస్ సర్వేను ప్రారంభించామని ,శాటిలైట్ ,గ్రౌండ్ ఫిజికల్ ద్వారా జిఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 130 చదరపు కిలోమీటర్లలో డ్రోన్ సర్వే పూర్తయిందని ,త్వరలో 1,40,020ప్లాట్స్ డిజిటలైజ్ చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఆస్తికి డిజిటల్ అడ్రస్ గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుందన్నారు. డోర్‌టుడోర్ సర్వేలో అవసరమైన సపోర్టు డాక్యుమెంట్లతో పాటు ప్రాపర్టీ యుటిలిటీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే సేకరిస్తారని తెలిపారు.

ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దు ..

ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, సర్వేకు సహకరించాలని ఆమె కారు. ఈసర్వేలో అన్ని కాలనీలల్లో అవసరమైన మౌలిక సదుయాలు కల్పించేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. జిహెచ్ఎంసి ఆస్తులు పరిరక్షణ కోసమేనన్నారు. ప్రస్తుతం 90టీంలు పనిచేసునతన్నాయని ఒక్కోటీంలో ఇద్దరు ఉంటారన్నారు. అవసరాన్ని బట్టి టీంలను పెంచడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 600 టీమ్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసి రానున్న 6నెలల్లో పూర్తిచేస్తామన్నారు. అందరికీ కలుపుకుని సర్వే జరుపుతామని ప్రాపర్టీ టాక్స్‌పెంచే ప్రసక్తి లేదని ఆవిషయంలో ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈసర్వే శాటిలైట్, డ్రోన్ పిజిల్ ద్వారా జరుగుతుందని ఫిజికల్ సర్వేలో వ్యక్తిగత విరాలను అడగడం లేదన్నారు. ఈసర్వే వలన జిహెచ్ఎంసి పరిధిలో రోడ్లు ,భవనాలు, చెరువులు, పార్కులు ,ఎన్ని ఉన్నాయో ఇలా ప్రతిసంఖ్యా ఖచ్చితంగా చెప్పే అవకాశం ఉంటుందన్నారు. దేశంలో ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలల్లో పలుపట్టణాల్లో జిఐఎస్ సర్వే చేశారని ,చిన్నచిన్న పట్టణాలల్లో కూడా సర్వే చేపట్టారని ఫిజికల్ సర్వేకు నగరవాసులు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ స్నేహా శభరీష్ పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

భాగ్యనగరంలో హైఅలర్ట్!

-బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు నగరానికి రాక -హై అలెర్ట్ ప్రకటించిన పోలీసులు - విస్తృత తనిఖీలు ముమ్మరం

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో మన దేశంలోకి వచ్చే అక్రమ చొరబాటు దారుల్లో కొందరు హైదరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యింది. ఇప్పటికే దేశ సరిహద్దుల్లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు అధికారులు చొరబాటుదారుల్ని నియంత్రిస్తూ భారీ ఎత్తున గస్తీ కాస్తున్నారు. బుధవారం వందలమంది బంగ్లాదేశీయులు దేశ సరిహద్దు వద్దకు చేరగా వారిని అక్కడే నిలిపివేశారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొందరు బంగ్లాదేశీయులు పట్టుబడిన నేపథ్యంలో బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో ఫోకస్ చేశారు. బాలాపూర్, కాటేదాన్, మైలర్‌దేవపల్లి, పహాడీషరీఫ్, ఫలక్‌నుమా వంటి ప్రాంతాల్లో కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కొత్త వ్యక్తుల కదలికలు గనుక ఉంటే పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలని ప్రజలకు సూచిస్తున్నారు. పక్కదేశం నుంచి వచ్చినవారిలో కొందరు చిరువ్యాపారులుగా, పరిశ్రమల్లో కూలీలుగా, భవన నిర్మాణ కార్మికులుగా ఉపాధి అవకాశాలు చూసుకుని ఇక్కడే రహస్యంగా తలదాచుకుంటున్నారు. ఈ విధంగా అక్రమంగా నగరానికి చేరుకున్న బంగ్లాదేశీయుల్లో పలువురు దళారులుగా మారి, ప్రైవేటు పరిశ్రమల్లో పని చేసేందుకు తమ వారిని నగరానికి రప్పిస్తున్నారు. దేశంలోకి అక్రమ చొరబాటుకు బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన కొందరు ఏజెంట్లు ఈ దళారులకు సహకరిస్తుంటారు. తొలుత రైలు మార్గంలో మాల్డా ద్వారా బంగ్లాదేశ్ సరిహద్దును దాటించి కలకత్తా చేరుస్తారు. అక్కడ నకిలీ ఆధార్, ఓటరు కార్డులు తయారు చేసి, వారిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు తరలిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అంతే కాకుండా రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో నకిలీ పాస్‌పోర్టు, ఆధార్ కార్డుతో వచ్చిన బంగ్లాదేశీ ప్రయాణికుడిని గతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవలె కలకత్తా నుంచి ఖమ్మం చేరిన నలుగురు బంగ్లాదేశీ మైనర్లు ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా పట్టుబడ్డారు. వీరితో పాటు మరో 20 మంది దేశంలోకి చొరబడినట్లు పోలీసుల విచారణలో తెలిపారు. కాగా స్వచ్ఛంద సంస్థ సాయంతో ఆ పిల్లలను సొంత దేశానికి పంపించారు. అంతే కాకుండా పశ్చిమబెంగాల్‌లోకి చొరబడిన మరో నలుగురు బంగ్లాదేశీయులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసులకు పట్టుబడ్డారు. బాలాపూర్, కంచన్ భాగ్ అడ్డాలుగా చేసుకుని బంగ్లాదేశీ దళారులు తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. వీలు చిక్కినప్పుడల్లా పోలీసుల కళ్ళుగప్పి స్వదేశానికి వెళ్తూ, దర్జాగా నగరానికి తిరిగి వస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. గత రెండేళ్ళలో 1000 మందికి పైగా బంగ్లా నుంచి అక్రమంగా వచ్చినవారు ఉన్నట్లు తెలిపారు. తాజా విపత్కర పరిణామాల నేపథ్యంలో వీరు వలస దారులా, లేక నగరంలో అల్లర్లు లేవనెత్తడానికి రెక్కీ వేసే గూఢచారులా అనే అనుమానాలు కూడా రేకెత్తుతున్నాయి.

పరారీలో ఉన్న దళారులను, బంగ్లాదేశీయులను గుర్తించడం ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసులకు సవాల్‌గా మారింది.

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కలిసికట్టుగా పని చేయండి

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

- స్పీకర్‌ను కలిసిన పాత,కొత్త కాంగ్రెస్ నాయకులు

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇతర సీనియర్ నాయకులు.

నార్సింగి, ఆగస్టు 8 ప్రభాతవార్త : పాత, కొత్త నాయకులంతా కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాత,కొత్త నాయకులంతా స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిశారు. 20.ఏళ్లుగా వేర్వేరు పార్టీలలో ఉంటూ, ఎన్నికల్లో బద్ధ శత్రువులుగా పోటీపడి, ఇప్పుడు అంతా ఒకే పార్టీలోకే రావడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌లో నేతల మధ్య మనస్పర్థలు కనిపిస్తున్నాయి. ఒకరి కార్యక్రమాలకు మరొకరు దూరంగా ఉంటూ వస్తున్నారు. వీటికి పుల్‌స్టాప్ పెట్టాలన్న ఉద్దేశంతో మెజారిటీ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులంతా స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ పార్టీలోని పాత,కొత్త నాయకులు, ప్రజా ప్రతినిధులందరితో చర్చించి, ఇక నుంచి కలిసి పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పతకాలు గడప గడపకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పాత గొడవలు, మనస్పర్థలు వీడాలని, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి పని చేయాలని తెలిపారు. మీరంతా కలిసి పని చేస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఎదురే ఉండదని, ఇతర పార్టీలేవీ మనుగడ సాగించలేవని, ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని స్పీకర్ ప్రసాద్ కుమార్ సూచించారు. ఇందుకు మెజారిటీ నాయకులంతా సమ్మతం వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్పీకర్‌ను కలిసిన వారిలో సీనియర్ నేతలు కె.అశోక్ యాదవ్, టి.మల్లేష్ ముదిరాజ్, ఆర్.నర్సిహ్మ, కిరణ్, మాజీ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, వైస్ ఛైర్మన్ విజయ్‌బాబు, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కార్పోరేటర్ సాగర్‌గౌడ్, నవీన్, హరిశంకర్, ప్రదీప్, శ్రీనివాస్, గణేష్ తదితరులు ఉన్నారు.

విద్యా,వినయం ఉంటే జీవితంలో స్థిరపడతాం

- చిన్న జీయర్ స్వామి

బోయిన్‌పల్లి గిరిజన హాస్టల్‌లో సర్వస్వతీ దేవి విగ్రహ ఆవిఇష్కరణ సమావేశంలో ప్రసంగిస్తున్న చిన్న జీయర్ ఎస్వామి తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 8 ప్రభాతవార్త: వినయం ఉంటేనే జీవితంలో స్థిరపడుతామని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. గురువారం కంటోన్మెంట్,బోయిన్‌పల్లి,బాపూజీ నగర్‌లోని ప్రభుత్వ సంక్షేమ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీ దేవీ మాతా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గిరిజన పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలను ఎసద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలన్నారు. అందుకు ముందు చిన్న జీయర్ ఎస్వామికి విద్యార్థులు పూల వర్షంతో ఘనం స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో గిరిజనాభివృద్ధి అడిషనల్ డైరెక్టర్ చందనా సర్వే, అధికారిణి కోటాజీ, ఎల్లమ్మ, వెంకన్న, బానోతు లాల్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం...పచ్ఛదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: స్వచ్ఛదనం...పచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరారు. నాలుగవ రోజు స్వచ్ఛదనం...పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా గురువారం కాచిగూడ డివిజన్‌లో కార్పోరేటర్ దూసరి లావణ్యగౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెహ్రూనగర్ నుంచి కాచిగూడ రైల్వే స్టేషన్ తధితర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ హేమలత, డిఎంసీ మారుతి దివాకర్‌తో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

అన్నపూర్ణ నగర్‌లో రూ. 8.9లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైపులైన్ పనులను స్థానిక కార్పోరేటర్ దూసరి లావణ్య గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,బస్తీ నాయకులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు విధుల బహిష్కరణ

-జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన

ఎల్.బి.నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. విధులను బహిష్కరించిన న్యాయవాదులు గురువారం కోర్టు ఎదురుగా ఉన్న ఎల్బీనగర్ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. జనగామలో న్యాయవాదిపై దాడి చేసి పోలీసులు కొట్టడాన్ని న్యాయవాదులు తీవ్రంగా దుయ్యబట్టారు. న్యాయవాదిపై దాడికి పాల్పడ్డ పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండలరెడ్డి, కార్యదర్శి కృష్ణ, న్యాయవాదులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి, నల్లబోలు సత్యనారాయణరెడ్డి, విప్ల వరెడ్డి, నరేందర్‌రెడ్డి, దేవరాజు, శ్రీనివాస్, కవిత, రమేష్‌రెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

స్పాసెంటర్ పై ట్రాస్క్‌ఫోర్సు పోలీసుల దాడి

తార్నాక, ఆగస్టు 8 ప్రభాతవార్త: స్పాసెంటర్ పేరుతో చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడుతున్న రాయల్ స్పాసెంటర్ పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. హబ్సిగూడ స్ట్రీట్ నెం.8 లో గల రాయల్ స్పాసెంటర్‌లో గత కొంత కాలంగా మసాజ్ చేయడంతో పాటు అమ్మాయిలతో చట్ట వ్యతిరేక కార్యక్రమాలను చేయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాత్రి ఉస్మానియా యూనివర్సీటీ పోలీసులు, ట్రాస్క్ ఫోర్సు పోలీసులు కలిసి సదరు సెంటర్‌పై ఆకస్మికంగా ధాడి చేశారు. ఈ దాడిలో ఒక విటుడితో పాటు నలుగురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం యువతులను బరోసా సెంటర్‌కు పంపించారు. స్పాసెంటర్ నిర్వాహకుడు పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ దొంగ అరెస్ట్

-నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: బైక్ దొంగతనాల్లో ఆరితేరిన వ్యక్తిని, దొంగిలించిన వాహనాన్ని అమ్ముతున్న క్రమంలో గాంధీనగర్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడి నుంచి రూ.2లక్షలు విలువ చేసే నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, చిక్కడపల్లి దగ్గర గాంధీనగర్‌లో నివాసముంటున్న మెహబూబ్‌నగర్ జిల్లావాసి పట్టివాతు గోపాల్ నాయక్(35) బైక్ చోరీల్లో సిద్ధహస్తుడు. గతంలో రామ్‌గోపాల్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదయిన బైకుల దొంగతనాల కేసులో అతడు ప్రధాన నిందితుడు. ఈ నెల 1వ తేదీన గాంధీనగర్ త్రిమూర్తి కాలనీలో హోండా షైన్ బండిని దొంగిలించిన నాయక్, ఆరవ తేదీన రాంగోపాల్ పేటలో మరో హోండా బైక్‌ను, బోయిగూడా స్వాతీ వైన్స్ వద్ద ప్యాషన్ బండిని, కృష్ణానగర్‌లోని టీవీయస్ రేడియో బైక్‌ను ఎత్తుకెళ్ళాడు. ఈ క్రమంలో గురువారం బోయిగూడాలో తాను చోరీ చేసిన ప్యాషన్ ప్రో బండిని విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా, అప్పటికే నిఘా వేసిన గాంధీనగర్ పోలీసులు అతడిని రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును ఛేదించిన ఎస్సై నయీమ్ ఖాన్‌ను, సీఐ రాజును, ఏసీపీ మొగులయ్యను ఉన్నత పోలీసు అధికారులు అభినందించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎంఎంఆర్ వ్యాక్సిన్ల కొరత..!

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త

నగరంలో అంటువ్యాధులు విజృంభిస్తున్నాయి. ఒకరి నుండి మరొకరికి చాలా వేగంగా విస్తరిస్తున్నాయి.ముఖ్యంగా మిజిల్స్, మమ్స్, రెబెల్లా అంటు వ్యాధులు పెరుగుతున్న ప్రభుత్వ చర్యలు కనిపించడం లేదు. మీజిల్స్, మమ్స్,రుబెల్లా (ఎంఎంఆర్) కోసం కంబైన్డ్ లైవ్ వ్యాక్సిన్‌ను ప్రపంచవ్యాప్తంగా పిల్లల రోగనిరోధకత కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎంఎంఆర్ వ్యాక్సిన్ కొరత తీవ్రంగా ఉంది. కేవలం ప్రైవేటు ఆస్పత్రుల్లోనే అందుబాటులో లభిస్తున్నాయి. ఎంఎంఆర్ కంబైన్డ్ వ్యాక్సిన్ మూడు ఇన్ప్రక్షన్‌ల కోసం పిల్లలలో ఏకకాలంలో తగిన రోగనిరోధక ప్రతిస్పందనను రేకెత్తిస్తుంది. అలాగే ప్రస్తుత రోగనిరోధక వ్యూహాల అమలును సులభతరం చేస్తుంది. అయితే ఇంత కీలకమైన ఈ వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో దొరకడం లేదు. దీంతో తల్లిదండ్రులు చాలా వరకు తమ పిల్లలకు ఎంఎంఆర్ వ్యాక్సిన్లు ఇవ్వకపోవడంతో మీజిల్స్, మమ్స్, రుబెల్లా కారక వైరస్ వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఎంఎంఆర్ వ్యాక్సిన్ పిల్లలకు మూడు విడతల్లో ఇస్తారు. 9నెలలు, 15 నెలలు, 5సంవత్సరాల వయసుగల పిల్లలకు విడతల వారిగా ఎంఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తారు.

మమ్స్: మమ్స్(గవదబిళ్ళలు) వ్యాధి వ్యాధిమిక్సోవైరస్ పరొటైడిస్ అనే వైరస్ వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఇది అంటు వ్యాధి. ఈ వైరస్‌లో ఆర్ఎన్ఎ జన్యుపదార్థంగా ఉంటుంది. గవదబిళ్లల్లో చెవికి ముందు ఉండే లాలాజల గ్రంథి అయిన పెరోటిడ్ గ్రంథి వాచి నొప్పిగా ఉంటుంది. జ్వరం, తలనొప్పి, చెవినొప్పి, ఆహారం మింగడంలో కష్టంగా ఉండటం ఈ వ్యాధి లక్షణాలు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పిట్స్, మెదడు వాపు వచ్చే ప్రమాదం ఉంది. రోగి తుమ్మడం, దగ్గడం ద్వారా వైరస్‌లు ఇతరులను వ్యాపిస్తాయి. ఎం.ఎం.ఆర్ టీకాను ఇవ్వడం ద్వారా దీన్ని రాకుండా నివారించవచ్చు.ఇది పిల్లలకు ఎక్కువగా వస్తోంది. ఒకరి నుండి మరోకరికి శరవేగంగా విస్తరిస్తోంది.మమ్స్ వ్యాధితో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయి.ఈ వ్యాధి రాకుండా ఎంఎంఆర్ అనే టీకాను ఇస్తారు.అయితే ఈ టీకా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండడం లేదు.

మీజిల్స్: పారామిక్సో వైరస్ వల్ల మీజిల్స్ వైరస్ వస్తుంది. ఇది అంటు వ్యాధి. దగ్గు, జ్వరం, జలుబు, కళ్లు ఎరుపెక్కి నీరు కారడం మొదలైనవి ఈ వ్యాధి ప్రారంభ లక్షణాలు. దీని తర్వాత 3-7 రోజులకు ముఖంపై ఎర్రటి పూత ప్రారంభమై క్రమంగా శరీరమంతా వ్యాపిస్తుంది. ఈ పూత 4-7 రోజుల వరకు ఉండి క్రమంగా తగ్గుతుంది. వ్యాధి గ్రస్తుల శరీరంపై పూత కనిపించక ముందే రోగి నుంచి దగ్గు, తుమ్ముల వల్ల వైరస్ ఇతరులకు వ్యాపిస్తుంది. మూడు సంవత్సరాల్లోపు పిల్లల్లో తరచుగా కనిపించినప్పటికీ ఏడాది వయసు నిండని వారిలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ. వ్యాధి తగ్గిన తర్వాత కూడా కొంతమంది పిల్లల్లో న్యుమోనియా, ఫిట్స్ రావడం లాంటి లక్షనాలు కలుగుతాయి. శరీరంపై దద్దుర్లు, లేదా పూత ప్రారంభమయినప్పటి నుంచి రోగిని నేరుగా ప్రత్యేక గదిలో ఉంచడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు.

రుబెల్లా: రుబెల్లా అనే వైరస్ జలుబు, దగ్గు జ్వరం లాంటి లక్షణాలతో శరీరంలోకి ప్రవేశిస్తుంది. వ్యాధి ఎక్కువగా గర్భం ధరించిన స్త్రీలలో వస్తుంది. దీని ప్రభావంతో శిశువు పుట్టుక లోపాలను ప్రేరేపిస్తుంది. ఈ లోపాలు తీవ్రమైనవి, శాశ్వతమైనవి, పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, కంటి శుక్లం ఏర్పడటం, చెవుడు, మెంటల్ రిటార్డేషన్ వంటివి ఉంటాయి.

వ్యాధి ప్రబలకుండా ఏం చేయాలి..

వ్యాధి సోకిందనే అనుమానిత వ్యక్తులను క్వారంటైన్‌లో ఉంచడం,వ్యాధి నిర్ధారణ అయితే వేరుగా గదిలో ఉంచి చికిత్స చేయడం,దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతిని, చేతి రుమాలును అడ్డు పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. అనేక మంది గుమిగూడిన ప్రదేశాలకు సాధ్యమైనంత వరకు వెళ్లకుండా ఉండటం మంచిది.కనీసం మూడు అడుగులు దూరం పాటించడం, బయటకు వెళ్లేటప్పుడు మాస్కును ధరించడం చేయాలి.వ్యాధి ప్రబలంగా ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న వస్తువులను సాధ్యమైనంత వరకు తాకకుండా ఉండటం,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చికిత్స కంటే నివారణ మేలు అనే దాన్ని పాటించడం ద్వారా ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు.

వ్యాక్సిన్లను విస్మరిస్తే ఆరోగ్యానికి చేటు

-డాక్టర్ ఎం.రంగయ్య, చిన్న పిల్లల వైద్యుడు

పిల్లలకు ఇచ్చే సాధారణ టీకాలను నిర్ణీత కాలంలో ఇప్పించేందుకు చాలా మంది తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారు.ముఖ్యంగా ఎంఎంఆర్ వ్యాక్సిన్ వేయించడంలో నిర్లక్ష్యం వహించడం తగదు. ఇటీవల పిల్లలు ఎక్కువగా మమ్స్ వ్యాధి బారిన పడుతున్నారు. ఎంఎంఆర్ టీకాలను పూర్తిగా విస్మరించినా, ఎక్కువ జాప్యం చేసినా పిల్లల్లో వివిధ అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇతరులు తుమ్మడం, దగ్గడం ద్వారా వైరస్‌లు ఇతరులను వ్యాపిస్తాయి.జ్వరం, గొంతు వాపు వంటి లక్షణాలు వస్తే సకాలంలో వైద్యులను సంప్రదించాలి.

గంజాయి మొక్కల పట్టివేత..

-నాటుసారాయి, ఒక ఆటోను సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

గంజాయి మొక్కను పరిశీలిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలంగాణలో ఆగస్టు 31 నాటికి నాటుసారా, గంజాయి, డ్రగ్స్‌ను తుది ముట్టించడానికి ఎక్సైజ్ శాఖ పోరాటం చేస్తుం

రంగస్థల దిగ్గజం దుగ్గిరాల సోమేశ్వరరావు

-ఆచార్య భట్టురమేష్

దుగ్గిరాల సోమేశ్వరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘననివాళులర్పిస్తున్న భట్టురమేష్, కోట్టహనుమంతరావు, గోపాలకృష్ణ తదితర ప్రముఖులు

నాంపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖ గురువారం మధ్యాహ్నం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న విశ్వవిద్యాలయంలో సమావేశ మందిరంలో ఈ నెల 6న పరమపదించిన ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు దుగ్గిరాల సోమేశ్వరరావు సంస్మరణ సభలో సోమేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళుల ర్పించి ప్రసంగించిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భటు రమేష్ దుగ్గిరాల రంగస్థలం బహుముఖ ప్రతిభ కలిగిన దిగ్గజ మని కొనియాడారు. రంగస్థల కళలశాఖ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల రంగస్థలాన్ని విశేషకృషి చేసిన గొప్పవాళ్ల గురించి ముందుతరాలకు తెలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో లలితకళాపీఠం పీఠాధిపతి ఆచార్య కోట్ల హను మంతరావు మాట్లాడుతూ దుగ్గిరాల సోమేశ్వరరావు ఎంతో గొప్ప దర్శకుడని, వారితో పనిచేయడం అదృష్టమని, వారితో తన అనుభవాలను పంచుకున్నారు. డా. బిహెచ్.పద్మప్రియ సోమేశ్వ రరావు ఎంతో నిబద్ధత కలిగిన దర్శకుడు, నటుడని ప్రశంసిం చారు. అనంతరం మల్లాది గోపాలకృష్ణ, రాధాకృష్ణ, శ్రీధర్ హాజ రైన తదితర ప్రముఖులు ప్రసంగించారు.

స్వాతంత్ర్య సమరయోధులకు పురస్కారాల ప్రధానోత్సవం

నాంపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త : భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీకమలాకర ఛారిటబు ల్ ట్రస్టు, కమలాకర లలిత కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులకు పురస్కారాల ప్రదానోత్సవం ఘ నంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీ కమలాకర్ మీడియాకు తెలిపారు. ఈ మేరకు శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలోని రావిచెట్టు రంగారావు కళావేదికలో 16 శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమ ణాచారి సభాధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చే యనున్న డా. సముద్రాల వేణుగోపాలాచారి విశిష్ట అతిథులు విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శేషశయనారెడ్డి, జస్టిస్ రజినిలు, పి.విజయబాబు, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. కె.వి.కృష్ణకుమారి, ఆచార్య టి.గౌరీశంకర్‌లు తదితరులు పా ల్గొని ప్రముఖ స్వాతంత్ర్యయోధులు శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం అధ్యక్ష, ఉపాధ్యక్షులు 95ఏళ్ల నూతి శంకరరావు, 94ఏళ్ల కె.చంద్రప్రకాశరావులను ఘనంగా సత్కరించి స్వాతంత్ర్య సమరయోధుల పురస్కారాలను ప్రదానం చేస్తారని పేర్కొన్నారు.

ఉప్పల్ సర్కిల్‌లో ఆహార భద్రత అధికారుల తనిఖీలు

ఉప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆహార భద్రతా అధికారులు తనిఖీలు నిర్వహిం చారు. హబ్సిగూడ మహేశ్వరినగర్‌లోని స్వాతి టిపిన్ సెంటర్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించగా పాడైన పంగస్ సోకిన కొబ్బ రి బెల్లం, ఇతర వస్తువులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వం ట గదిలో గడువు తీరిన పాల ప్యాకెట్లు, ఇతర వస్తువులు గుర్తిం చినట్లు తెలిపారు. అదే విధంగా లేక్యూ, మధురా బార్‌లో వంట గదిలో బొద్దింకలు, ఎలుకలు వంట గది పరిసరాల్లో అధికంగా ఉన్నాయని తెలిపారు. అపరిశుభ్రమైన శాకహార, మాంసాహారం గుర్తించామని తెలిపారు. సదరు హోటల్స్‌కు నోటీసులు జారీ చేశామని, వారం రోజుల్లోకూడా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. లేకుంటే వాటిని సీజ్ చేస్తామని అధికారులు తెలిపారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమానికి పాటుపడాలి

వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన శ్రీనివాసరావు బొల్లు ఘనంగా సన్మానిస్తున్న అయ్యప్ప సంక్షేమ సంఘం అధ్యక్షులు లయన్ కెల్లా వెంకటరావు.

యూసుఫ్‌గూడ, ఆగష్టు 8, ప్రభాతవార్త : పార్టీలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం పాటు పడే నాయకులకు ప్రజల్లో ఎప్పుడు ఆధరణ ఉం టుందని తెలంగాణ కాపు సేవాసమితి ప్రధాన కార్యదర్శి అయ్యప్ప సంక్షేమ సంఘం అధ్యక్షులు లయన్ కెల్లా వెంకట రావు అన్నారు. ఈసందర్భంగా ఇటీవల శ్రీవివేకానందనగర్ కాలనీ అధ్యక్షునిగా గెలుపొందిన శ్రీనువాసరావు బొల్లును సం ఘం తరపున ప్రత్యేకంగా సన్మామనించడం జరిగింది. ఈకా ర్యక్రమంలో సంఘం సభ్యులు రోనంకి జగన్నాధం, నాగుల సత్యం, నర్సింహతోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు

గణేష్ మండపం ఏర్పాటుకు పూజలు

యూసుఫ్‌గూడ, ఆగష్టు 8, ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసంవత్సరం కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గణేష్ ఉత్సవ కమిటి సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండపం ఏర్పాటు కోసం పూజలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకుడు లక్ష్మణ్ గుప్త,విఠల్‌రెడ్డి,సంజీవ, సుదర్శన్‌గుప్త, పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

యూసుఫ్‌గూడ, ఆగష్టు 8, ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఖైరాతాబాద్ మండల్ తహశీల్దార్ ఎమ్‌డి నయీముద్దీన్ అన్నారు. బోరబండ డివిజ న్ పరిధిలోని సైట్ 3 వికర్ సెక్షన్ కాలనీ పెద్దమ్మగుడి నగర్ ఉర్దూ మీడియం స్కూల్ వెనకాల ఓ వ్యక్తి ఇందిరమ్మ గృహాల సముదాయంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటిపైన మరో అంతస్థు నిర్మించడంతో మండల్ రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేశారు. ఇదిలా ఉండగా స్థానికంగా ఓవ్యక్తి నాయకునిగా చెప్పుకుంటూ సచివాలయంలో ఉద్యోగం చేస్తూ ఇక్కడ అక్రమ నిర్మాణ దారులకు వత్తాకు పలుకుతున్నారు. అదేవిధంగా అక్రమ నిర్మాణ దారులను ప్రోత్సహిస్తూ ఇష్టాను సారంగా వ్యవహరిస్తుండటంతో స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ దారులు అక్రమనిర్మాణాన్ని కూల్చివేశారు.

ప్రజలంతా వన మహోత్సవంలో భాగస్వాములవ్వాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక
- బండ్లగూడలో మొక్కలు నాటిన కలెక్టర్, మేయర్‌లు

నార్సింగి, ఆగస్టు 8 ప్రభాతవార్త : ప్రజలంతా స్వచ్ఛందంగా మొక్కలు నాటి వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. గురువారం బండ్ల గూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో జరిగిన "స్వచ్ఛ దనం-పచ్చదనం" కార్యక్రమంలో పాల్గొని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, కమీషనర్ శరత్‌చంద్రలతో కలిసి మొక్కలు నాటారు. అలాగే నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్‌ను వేశారు. దోమల లార్వాలను నాశనం చేసే మందుల పిచికారి చేయించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ అడవుల శాతం తగ్గుతుండడం వలన భూతాపం పెరిగిపోతుందని, హిమనీనదులు కరిగిపోతున్నాయని, భూగర్భ నీటి మట్టం పడి పోతుందని, వాతావరణంలో కాలుష్యం పెరిగిపోతుందన్నారు. ఈ సమస్యలన్ని పరిష్కారమవ్వాలంటే ప్రతీ ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని, వాటికి మన తల్లిదండ్రులు, పిల్లల పేర్లు పొట్టుకొని సంరక్షించాలని సూచించారు. పట్టణీకరణ నేపథ్యం లో పెద్ద ఎత్తున చెట్లు నరికివేయబడ్డాయని, వాటి స్థానంలో

స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మొక్కలు నాటుతున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక.

కొత్తవి నాటకపోవడంతో అతివృష్టి, అనావృష్టిలు కలుగుతున్నా యన్నారు. వాతావరణంలోని చెడు వాయువులను పీల్చుకొని, మనకు అవసరమయ్యే ప్రాణ వాయువును చెట్లు ఇస్తున్నా యన్నారు. వాతావరణ కాలుష్యం తగ్గిపోయి, సకాలంలో వర్షాలు కురువాలంటే మొక్కల శాతం పెరుగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ శశాంక సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పో రేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల సాధన కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం

-డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

చిక్కడపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా దివ్యాం గుల సమస్యల సాధన కోసం వివిధ రూపాలల్లో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ అన్నారు. బాగ్ లింగంపల్లిలోని సంస్థ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లా డారు. వికలాంగులకు ఒకొక్కరికి రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని, భూమిలేని యాచకులకు ఉండేందుకు ఒక స్థలం ఇవ్వాలని, గ్రామపంచాయితీ, జిల్లా పరిషత్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలని, ప్రభు త్వస్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలను అడ్డంకులు లేకుండా చేయాలని, వికలాంగుల కోసం ప్రభుత్వం రూ.10లక్షల ఆరోగ్యబీమా పాలసీని తీసుకురావాలని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, వికలాంగులు వ్యాపారం చేయడానికి స్థలానిన ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగులు తమకు న్యాయం జరిగే హక్కు కోసం లక్షల్లో జనం హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా ప్రహర్ జనశక్తి పార్టీ అధ్యక్షు

ప్రసంగిస్తున్న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

డు, ఎమ్మెల్యే బచ్చుభావు కడు నేతృత్వంలో వికలాంగుల వివిధ డిమాండ్ల సాధన కోసం మహారాష్ట్ర ఆజాద్ మైదా నంలో సికింద్రాబాద్.సంభాజినగర్ డివిజన్ కమిషనర్ కార్యాల యం వరకు పాదయాత్ర అనంతరం ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. గతంలో తాము ఇదే ప్రాం తంలో ధర్నా చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్, సత్యనారాయణ, గౌస్ పీర్, ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలకు అనుగుణంగా బోధించాలి

-గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

గవర్నర్ విష్ణు దేవ్ వర్మను సన్మానిస్తున్న గాంధియాన్ హై స్కూల్ యాజమాన్యం తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 8 ప్రభాతవార్త: విద్యా వ్యవస్థల్లో ఎన్నో మార్పులు వస్తున్నాయని, అందు వల్ల విద్యార్థులు విద్యలో పున నిర్మాణంతో పాటు స్వియా అవగాహనతో విద్యా బోధన అందిం చాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ తెలిపారు. గురువా రం కంటోన్మెంట్ 5వ వార్డులోని గాంధియాన్ హై స్కూల్ అకాడ మీ అధ్యక్షుడు బి.పి.సింఘాల్, కార్యదర్శి డాక్టర్ వి.కె.ఆనంద్ ప్రభు, కోశాధికారి ఇందిరా రాణితో పాటు విద్యార్థులు రాజ్ భవన్ లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

రూల్స్ బ్రేక్ చేస్తే యాక్షన్..

వాహనదారులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ సిఐ ప్రశాంత్

కొంపల్లి, ఆగస్ట్ 8, ప్రభాతవార్త

రూల్స్ అతిక్రమించడం వల్లే ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నా యని గుర్తించిన నగర ట్రాఫిక్ పోలీసులు గురువారం బాచుపల్లి రోడ్డులోని కోకోకోలా యూ టర్న్ వద్ద ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రశాం త్, అనిల్, ఎస్ఐపిలు మల్లేష్, సుభాష్, పిఎస్ సిబ్బందితో కలిసి రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందు లో 28 టూవీలర్ వాహనాలు, ఒక ఆటో, ఒక ట్రాక్టర్ మొత్తం 30 వాహనాలను సీజ్ చేసి, బాచుపల్లి లా అండ్ ఆర్డర్ పీఎస్ లో ఎఫ్ఐఆరన నమోదు చేశారు. రోడ్డుపై రాంగ్‌సైడ్‌లో వాహ నాలు నడిపి ప్రజలకు హాని కలిగించే వారిపై చట్టపరమైన చర్య లు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ తెలిపారు.

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి వరం

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, ఆగస్ట్ 8, ప్రభాతవార్త

125 గాజులరామారం డివిజన్ దేవందర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై 341 మంది లబ్ధిదారుకలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటి లోని ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాకూడదని మెట్టినింట గౌర వాన్ని పొందాలనే ఆలోచనతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో నభూతో.. నభవిష్యత్ అనే విధంగా ప్రవేశపెట్టిన పథకం కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అబ్దుల్ రహమాన్‌ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్‌రావు, కార్పొరేటర్‌లు జగన్, మంత్రి సత్యనారాయణ, ఆర్ఐలు రజనీ కాంత్, రేణుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ అభివృద్ధిలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాధాన్యత చాలా ఉంది

-ప్రసిద్ధ కెరీర్ గైడెన్స్ నిపుణులు ఎన్‌వి.పార్థసారథి

బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రసిద్ధ కెరీర్ గైడెన్స్ నిపుణులు ఎన్‌వి.పార్థసారథి

చిక్కడపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: కెరీర్ అభివృద్ధిలో కమ్యుని కేషన్ స్కిల్స్ ప్రాధాన్యత సంతరించుకుందని ప్రసిద్ధ కెరీర్ గైడెన్స్ నిపుణులు ఎన్‌వి.పార్థసారథి అన్నారు. గురువారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'కెరీర్ అభివృద్ధిలో కమ్యునికేషన్ స్కిల్స్ ప్రాధా న్యం' అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఎన్.వి.పార్థసా రథి మాట్లాడుతూ కమ్యునికేషన్ వంటి సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధిలో ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేజ ర్ జనరల్ రాజేశ్ కుంద్రా, కళాశాల డైరెక్టర్ ఎన్ఆర్.రిషికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా శేఖర్, కె.కవితా, ఇంగ్లీష్ విభాగం విభాగాధిపతులు తదితరులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 100 మందికిపైగా విద్యార్థులు ఉత్సా హంగా ఈ సదస్సులో పాల్గొని తమ నిపుణుల నుంచి సలహా లు, సూచనలు పొందారు.

ఒంటరి మహిళలపై పెరుగుతున్న వేధింపులు

-రంగంలోకి దిగిన షీటీమ్ బృందాలు
-వరుస అరెస్టులు జరుగుతున్నా మారని బుద్ధి
-138 నిందితుల్లో 70 మంది మైనర్లు

హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మహిళలను వేధిస్తూ అరెస్టయిన 138 మంది నిందితుల్లో 70 మంది మైనర్లు ఉన్న వైనం విస్తు పోయేలా చేస్తోంది. మహిళా వేధింపులపై వరుస ఫిర్యాదులు అందుతుండడంతో రంగంలోకి దిగిన రాచకొండ షీటీమ్ పోలీసులు అరెస్టయిన నిందితులపై 14 క్రిమినల్ కేసులు, 54 పెట్టీకేసులు నమోదు చేసి 81 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో రాచకొండ కమీషనర్ జి.సుధీర్‌బాబు మాట్లాడారు. మహిళలను, పిల్లలను వేధించే వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తమ ను ఇబ్బంది పెట్టే ఎటువంటి సంఘటన జరిగినా, మహిళలు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్ళు, కాలేజీ లు, కూరగాయల మార్కెట్లు తదితర బహిరంగ ప్రదేశాల్లో షీటీమ్ పోలీసు బృందాలు మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆప రేషన్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితులను సాక్ష్యాధారాల తో సహా అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరు పరిచామన్నా రు. రాచకొండ ఉమన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసిన 138 నిందితుల్లో 81 మందికి గురువారం కమీషనరేట్ కార్యాలయంలో వారి తల్లిదండ్రుల సమక్షంలో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. గత నెల 16వ తేదీ నుంచి 31 వరకూ మహిళా వేధింపులపై 200కి పైగా ఫిర్యాదులు అందడంతో పోలీసు బృందాలు రంగంలోకి దిగారు. వాటిలో 29 ఫిర్యాదులు ఫోన్ ద్వారా ఇవ్వగా, 41 ఫిర్యాదులు సామా జిక మాధ్యమాల ద్వారా, 111 ఫిర్యాదులు బాధితులు నేరుగా కలిసి ఇచ్చారన్నారు. మహిళలను వేధిస్తూ పట్టుబడ్డ 138 నిందితుల్లో 70 మంది మైనర్లే ఉన్నట్లు కమీషనర్ వెల్లడిం చారు. ఈ నేపథ్యంలో పలు సందర్భాల్లో నిర్వహించిన 50 అవగాహనా కార్యక్రమాల్లో 7,885 మంది నిందితులకు మహిళా చట్టాలు, నేరాలకు శిక్షలు తదితర విషయాల గురిం చి హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆడవాళ్ళకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా రాచకొండ వాట్సాప్ నెంబరుకు 8 7 1 2 6 6 2 1 1 1, షీటీమ్ అధికారుల నెంబర్లకు 8712662598, 8712662599, 8712662600, 8712662601, 8712662602, 8712662603, 8712662604.., తక్షణమే ఫిర్యాదు చేయాలని భరోసా ఇచ్చారు.

సహోద్యోగి అరాచకం :

కుషాయిగూడాకు చెందిన యువతిని ఆమె సహోద్యోగి ఫొటో మార్ఫింగ్ పేరుతో వేధింపులకు దిగాడు. ఒక ప్రైవేటు సంస్థ లో ఉద్యోగంలో చేరిన కొత్తలో ఆమెకు పరిచయమైన నిందితు డు, తొలుత స్నేహం చేసి కలిసి ఫొటోలు దిగాడు. అనంత రం అతడి ప్రవర్తన నచ్చని ఆమె, అతడిని దూరం పెట్టగా, యువతికి ఫోన్ చేసి బ్లాక్ మెయిల్ చేసేవాడు. తాను చెప్పిన చోటికి రాకపోతే ఆమె ఫొటోలను అస్లీల చిత్రాలుగా మార్చి అందరికీ పంపిస్తానని బెదిరించేవాడు. ఈ క్రమంలో ఆమె హాస్టల్ వద్దకు వచ్చి బోనాలు పండుగ తిలకిస్తున్న ఆమెని కొట్టాడు. అనంతరం మార్ఫింగ్ చేసిన ఆమె ఫొటోలను సన్ని హితులకూ, ఆమె కుటుంబసభ్యులకూ పంపించాడు. దాంతో బాధితురాలు కుషాయిగూడా షీటీమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, నిందితుడిని అరెస్ట్ చేసి అతడిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

మాజీ భర్త శాడిజం :

వనస్థలిపురం నివాసి అయిన మహిళకు, విడాకులు తీసుకున్న అనంతరం ఆమె మాజీ భర్త వేధింపులు అధికమయ్యాయి. వేరే పెళ్ళి చేసుకున్న ఆమెకు మాజీ భర్త శాడిజం ప్రదర్శిం చడం మొదలుపెట్టాడు. ప్రతిరోజూ వీలైనప్పుడల్లా కొత్త నెంబ ర్ల నుంచి ఫోన్లు చేసి అసభ్య పదజాలంతో దూషిస్తూ మానస ికంగా కృంగిపోయేలా చేశాడు. ఈ వేధింపులకు తాళలేక వన స్థలిపురం షీటీమ్ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేయగా, నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు క్రిమినల్ కేసు పెట్టారు. కౌన్సిలింగ్ నిమిత్తం అతడి మానసిక స్థితిని వైద్యుల పరిరక్షణలో పరీక్షిస్తున్నట్లు సమాచారం.

యజమాని కూతురునే టార్గెట్ చేసిన అమర ప్రేమికుడు :

చౌటుప్పల్‌కు చెందిన యువతిని ఒక అగంతకుడు ఫోన్ చేసి మాట్లాడేందుకు ప్రయత్నించేవాడు. ఈ క్రమంలో అతడి ఫోన్ ల ను ఆమె ఎత్తకపోవడంతో వదలకుండా ఫోన్లు చేసేవాడు. బాధితురాలికి అనుమానం రావడంతో ఫోన్ చేస్తున్న సదరు వ్యక్తి, తన తండ్రి వద్ద పని చేసి మానేసిన వ్యక్తిగా నెంబరును బట్టి గుర్తించింది. దాంతో అతడి నెంబర్‌ను ఆమె బ్లాక్ చేయ గా, కొత్త నెంబర్ల నుంచి ఫోన్లు చేసి మాట్లాడేందుకు యత్నిం చేవాడు. దాంతో విసిగిపోయిన బాధితురాలు చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, షీటీం బృందాలు నిందితుడిని అరెస్ట్ చేశారు.

స్కూలుకి వెళ్ళే బాలికకు ప్రేమోన్మాది బెదిరింపులు :

ఇబ్రహింపట్నం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలికను నిత్యం ఆర్‌టీసీ బస్సులో బడికి వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో ఒక ప్రేమోన్మాది టార్గెట్ చేశాడు. రోజూ వెంటబడుతూ తనను ప్రేమించకపోతే చంపేస్తానని బెదిరిం చేవాడు. ఈ క్రమంలో ఆమెపై గతంలో చేయి కూడా చేసుకు న్నాడు. అతడి వేధింపులు ఎక్కువవుతుండడంతో బాధితురా లు ఇబ్రహింపట్నం షీటీమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, క్రిమినల్ కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

మాతృభాషను మరువద్దు : డాక్టర్ కె.వి.రమణాచారి

టీవీ యాంకర్స్ పురస్కారాలను ప్రదానం చేస్తున్న ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: మాతృభాషను మరువ ద్దని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు.జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో టీవీ యాంకర్స్ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమ ణాచారి హాజరై ఈ పురస్కారాలను అందించి గౌరవించా రు. ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల అధినే త డాక్టర్ వంశీ రామరాజు, సామాజికవేత్త డాక్టర్ వీర భోగవసంతరాయలు, గిడుగు రామమూర్తి పంతులు ఫౌం డేషన్ అధినేత్రి గిడుగు కాంతి కృష్ణ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జి.శ్రీకాంత్, నిర్వాహక సంస్థ ప్రధాన కార్యదర్శి వివి.రా ఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నృత్యగురువు మనీషా గంగాధరన్ శిష్యురాలు జి.అక్షయ భరతనాట్య ప్రదర్శన, సారంగి మ్యుజిక్ అకాడ మి నిర్వహణలో క్రీ సుప్రియ చక్రవర్తి సినీ గీతాలాపన, కె.సుప్రియా చక్రవర్తి నిర్వహణలో అన్నమాచార్య కీర్తనల గానం అద్భుతంగా సాగింది. డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ పురస్కారాలు అందుకున్న వారంతా ఎక్కువ మంది మహిళలే కావడం స్త్రీశక్తికి నిదర్శనమన్నారు. ఎంత ఒత్తిడి ఉన్నా కూడా వార్తలు చదివే సమయంలో వాటిని పక్కనబెట్టి చిరునవ్వుతో చదవడం అవసరమన్నారు.

ఆర్టీసి కార్మికుల విలీన ప్రక్రియను వేగవంతం చేయాలి

చిక్కడపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికార్మికుల విలీన ప్రక్రియను వేగవంతం చేయాలని టిజిఆర్టీసి జేఏసీ వైస్‌చైర్మన్ ఎం.థామస్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిజిఆర్టీసిలోని అన్ని యూనియన్‌ల కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఆర్టీసిలోని ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, బహుజన వర్కర్స్ యూని యన్, బహుజన కార్మిక యూనియన్, కార్మిక పరిషత్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని టిఎస్ఆర్టీసి జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా థామస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పిఆర్‌సిలు ఇవ్వా లని, రాష్ట్రంలో బస్సుల సంఖ్యను పెంచాలని, కార్మి

సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డా.మనోహర్

సైఫాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ విద్యాసంవత్సరం నుంచి అమలు చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని మాదిగ టీచర్స్ అసోసియేషన్, మాదిగ విద్యార్థి సమాఖ్య నిజాం కళాశాల బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నిజాం కళాశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు డా.ఎం.మనోహర్, డా.ఎన్.వి.రత్నం, డా.పాలడుగు జీవన్ తదితరులు సుప్రీంకోర్టు తీర్పును మాదిగ ఉపాధ్యాయులు, విద్యార్థులు గౌరవిస్తూ కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ రంగాలలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ తీర్పును అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, డా.వి.భాస్కర్, డా.రమణ, విద్యార్థి నాయకులు వినయ్, ఆకాష్, భారత్, సురేష్ డా.జానికిరెడ్డి, డా.వీరుయాదవ్, డా.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

సైఫాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం ఆగస్టు 9న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారపూర్వకంగా నిర్వహించాలని ఆదివాసీ తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు డిమాండ్ చేశారు. అలాగే ఆదివాసీ గిరిజన తెగల హక్కులను పరిరక్షించడం, స్వయం పరిపాలన హక్కు జీవన విధానం, సంస్కృతి, ఆచార వ్యవహారాలను గౌరవించడం, గిరిజనుల అభివృద్ధి, భాషలకు గుర్తింపు, విద్యా, ఆరోగ్యం లాంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్టీ కమిషన్ ఏర్పాటుతోపాటు ఐడిడిఎలను ఏర్పాటు చేయాలని, చేవేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : తలసాని

షాదీముబాకర్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనిస్ యాదవ్

కంటోన్మెంట్,ఆగస్టు8 ప్రభాతవార్త: పేదింటి డపడుచు పెళ్లికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసంలో సనత్ నగర్ డివిజన్‌కు చెందిన 6 మంది లబ్దిదారులకు మంజూరైన షాదీముబాకర్ చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు. పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలను లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

దండుమారెమ్మ గోపురం నిర్మాణానికి నరేశ్‌కు సంబంధం లేదు : జివి.రమేశ

కంటోన్మెంట్,ఆగస్టు8ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డు బాలంరాయిలోని శ్రీ దండు మారెమ్మ ఆలయానికి, గోపురం నిర్మాణానికి నరేశ్ అనే వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని గోపురం అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ప్రకటించుకోవడం సరైంది కాదని ఆలయ సభ్యులు జి.వి.రమేశ్ ఇ.వినోద్, భాగ్యలక్ష్మిలు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన వార్త దినపత్రికలో బోనాల వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి ఎమ్మెల్యే శ్రీగణేష్ అనే శిర్షికతో ప్రచురితమైన వార్తలో బాలంరాయి గోపురం నిర్మాణం అభివృద్ధి కమిటీ చైర్మన్ నరేశ్ అనే పేరుతో ప్రచురితమైంది. ఆయనకు, ఆలయానికి, గోపురం నిర్మాణానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.

నేడు విష్ణునారయణ్ భత్కండే జయంతి

మెహిదీపట్నం, ఆగస్టు 08, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ శ్రీ అన్నమాచార్య ప్రభుత్వ సంగీత-నృత్య కళాశాలలో పండిట్ విష్ణు నారాయణ్ భత్కండే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ రమణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జయంతి వేడుకలను పురస్కరించుకొని కళాశాల అధ్యాపక, విద్యార్థి బృందంచే హిందుస్తాని సంగీతం, ప్రముఖ సితార్ విద్వాంసులు ఆకుల శ్రీనివాస్ గౌడ్‌చే సితార్ వాద్య కచేరి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాషాసాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ హాజరవుతున్నారని, అదే విధంగా నృత్య కళాశాలలో కర్నాటక సంగీతం, హిందుస్తాని సంగీతం, తబల, మృదంగం, కూచిపూడి నృత్యం కోర్సులలో ప్రవేశానికి ఈనెల 31 వరకు 50 రూపాయల అధిక రుసుముతో ఆసక్తిగల అభ్యర్థుల నుండి అడ్మిషన్లు కోరబడుచున్నదని తెలిపారు. అభ్యర్థులు 10 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. కళాశాల మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి ఉంటుందని, మరిన్ని వివరాల కోసం 040 - 23523850 సంప్రదించాలని కోరారు.

అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి : డి.బి.ఎఫ్

ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతమ్‌ను సన్మానిస్తున్న డి.బి.ఎఫ్.ప్రతినిధులు శంకర్,పులి కల్పన తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు8 ప్రభాతవార్త: రాష్ట్రంలో అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేసి పేద దళిత కుటుంబాలను ఆధుకోవాలని డి.బి.ఎఫ్.సంస్థ వ్యవస్తాపక అధ్యక్షులు వినేయ్ కుమార్, జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పనలు రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతంకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఎఫ్.ప్రతినిధులు ఉమా, భాస్కర్,యాదమ్మ, నవీన్, త్రిసూల్‌లు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

జీడిమెట్ల, ఆగస్ట్ 8, ప్రభాతవార్త : పర్యావరణ రక్షణ కోసం జడ్పీహెచ్ఎస్ సూరారం కాలనీ నందు జిహెచ్ ఎంసి, పాఠశాల బృందం కలిసి గురువారం మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు జావిద్, పాఠశాల బృందం మల్లికార్జున, మహేష్‌బాబు, రవి, వెంకట్రావు, లక్ష్మణ్, సి.నాగరాజు, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ప్రధానోపాధ్యాయులు

ఆదయ్య నగర్‌లో మొక్కలు నాటుతున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కొండా రెడ్డి నగర్‌లో ఎస్వచ్ఛదనం పచ్చదనంలో పాల్గొన్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

మొక్కలు నాటి నీరు పోస్తున్న మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి

బోరబండ వినాయకరావునగర్‌లో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మోండా డివిజన్ పరిధిలో..

కంటోన్మెంట్,ఆగస్టు8 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మోండా డివిజన్‌లోని ఆదయ్య నగర్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ఎంసిలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట పరిధిలో..

అడ్డగుట్ట,ఆగస్టు8 ప్రభాతవార్త: రోగాల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం తుకారాంగేట్,కొండా రెడ్డి నగర్ నాలా వద్ద నిర్వహిస్తున్న నాలా పూడికతీత పనులను ఆమె పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో నాలాల నుండి వచ్చే వ్యర్థాలను వెంటనే తొలగించాలన్నారు. మురుగునీరు నిల్వ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ వేణు, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, పెండెం మనోహర్, సత్తయ్య గౌడ్, దేవయ్య, దాసరి శ్రీరాములు, శంకర్, మహేశ్వరీ,రమ పాల్గొన్నారు.

నిజాంపేట్ పరిధిలో...

నిజాంపేట్, ఆగస్ట్ 8, ప్రభాతవార్త : 19వ డివిజన్ పరిధిలోని హైలాండ్ హోమ్స్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ రామకృష్ణరావు, కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. దోమల నివారణకు కొరకు బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్, యాంటీ లార్వా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులకు పలు రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మీ సుబ్బారావు, ఆగంరాజు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు తలారి సాయి ముదిరాజ్, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ పరిధిలో..

యూసుఫ్‌గూడ, ఆగష్టు 8, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉప మేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. గురువారం స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు డివిజన్ పరిధిలోని వినాయకరావునగర్, బంజారనగర్, స్వరాజ్‌నగర్ సైట్ 2లలో సంబందిత అధికారులతో కలిసి పర్యటించారు.అదేవిధంగా ఇంటింటికి తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం అధికారులను శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజీనీర్ భరత్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు బానిసలు కావద్దు....ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

-పిల్లల దినచర్యపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

-బేగంపేట ఎసిపి గోపాలకృష్ణమూర్తి

బేగంపేట ఆగస్టు 8,ప్రభాతవార్త : యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, ఉజ్వలమైన భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి సూచించారు.తెలంగాణా రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో గురువారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాటిగడ్డ, ఎన్‌బిటీ నగర్,అన్నానగర్,ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ,అంబేద్కర్ నగర్ కమాన్‌బస్తీ, రసూల్‌పురా, అంబేద్కర్‌నగర్ లలో ప్రజలకు పోలీసులు నేరాల నియంత్రణతో పాటు మాదక ద్రవ్యాల నిర్మూలన,సైబర్ నేరాలు,ఫోక్సో చట్టం,ట్రాఫిక్ నిబంధనలు,ఇతర అసాంఘిక కార్యక్రమాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ బేగంపేట పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠినంగా వ్యవహరిస్తామన్నారు.అలాగే యువత రాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతూ ఇతరులకు ఇబ్బందులు సృష్టిస్తే అలాంటి వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు అనుక్షణం నిఘాను ఏర్పాటు చేసి కృషి చేస్తున్నామన్నారు.ప్రజలకు ఏదైనా ఇబ్బంది కలిగినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దని,పోలీసు కేసులు నమోదైతే వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.అలాగే తల్లి దండ్రులు కూడా వారి పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.వారి దినచర్యను గమనిస్తూ ఉండాలన్నారు.అలాగే ఇతర ప్రాంతాల నుంచి ఇళ్లలో కిరాయికి వచ్చే వారు ఎవరు అన్న విషయం తెల్సుకున్న తర్వాతే వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వాలన్నారు.కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు,వస్తువులు గుర్తించినట్లైతే వాటి సమాచారాన్ని కూడా పోలీసులకు తెలియజేయాలన్నారు.రసూల్‌పురా జంక్షన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బేగంపేట ఇన్స్‌పెక్టర్ చిర్ర రామయ్య మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.బస్తీలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించినా వెంటనే ఆ సమాచారాన్ని బేగంపేట పోలీస్‌స్టేసన్‌కు తెలియజేయాలన్నారు.అలాగే వాహనాలను రోడ్లపై ఎలా బడితే అలా కాకుండా ఒక క్రమపద్ధతిలో పార్కింగ్ చేసుకోవాలని,ఇతరులకు ఇబ్బందులు కల్గించకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు జయచందర్,గంగాధర్,నాగరాజు,శ్రీరాములు పోలీసు సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ గోపాలకృష్ణమూర్తి.

గణేష్ ఉత్సవాలకు నూతన కార్యవర్గం ఎన్నిక

బేగంబజార్,ఆగస్టు8ప్రభాతవార్త: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 45వ సామూహిక గణేష్ ఉత్సవాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి.రాఘవరెడ్డి, నూతనంగా రాజవర్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా రావినూతల శశిధర్,కౌడి మహేందర్,ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం,కోశాధికారి శ్రీరామ్ వ్యాస్,కమిటిసభ్యులుగా ఆలే బాస్కర్,రూప్‌రాజ్,సలహాదారులుగా కరోడిమల్ నర్సింగ్‌పూరియా,డాక్టర్ భగవంత్‌రావు, శశికళ,మాధవిలతలను నియమించారు.ఈ వినాయక ఉత్సవాలను సెప్టెంబర్ 7వ తేది నుంచి 17వ తేది వరకుకొనసాగుతాయన్నారు.

భాగ్యనగర్ గణేష్‌ఉత్సవ సమితి కార్యాలయంలో పూజలు చేసిన ఉత్సవసమితి ప్రతినిధులు

ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే వివేకానంద



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

జగద్గిరిగుట్ట, ఆగస్ట్ 8, ప్రభాతవార్త

మల్లికార్జున స్వామి దయంతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. గురువారం 126 జగద్గిరిగుట్ట పొలాల బస్తీలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యాక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నార. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మహిళా అధ్యక్షురాలు ఇందిరా గౌడ్, సీనియర్ నాయకులు పాపులగౌడ్, పాపిరెడ్డి, వెంకటేష్, మెట్ల శ్రీను, బ్రహ్మానంద చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు సుజిత్‌కుమార్‌జెనా, ఉపాధ్యక్షులు ఈ.రాజేష్, కార్యదర్శి బండిరాములు, సలహాదారులు సత్యనారాయణ, ఉప్పల సుధాకర్, ఈ.రాములు, రామానంత్‌సావాని, సంయుక్త కార్యదర్శి బత్తుల భాస్కర్, కోశాధికారి దినేష్ సావాని, సభ్యులు కిషన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కలను అందచేస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్ మోహన్

అఫ్జల్‌గంజ్,ఆగస్టు8ప్రభాతవార్త: కలుషిత వాతావరణం నివారణ కోసం ప్రతి ఒకరు తమ భాధ్యత యుతంగా మొక్కలను నాటాలని పురానాపూల్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపట్టిన హరిత హారంలో భాగంగా ఆయన మొక్కలను పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, హయత్‌నగర్ సర్కిల్-3,
MRO కార్యాలయం పక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్
ఇ-మెయిల్ : eec-3-ghmc@gmail.com
GHMC

కొటేషన్ ప్రకటన

కొటేషన్ ప్రకటన నం: EE/HYTNR/LBNZ/7/2024-25/143, తేది: 08.08.2024

క్రింది సంతకందారునికి, 09.08.2024న లేదా ముందు చేరేటట్టుగా, పేర్కొందిన సంస్థల నుండి సీల్డ్ కొటేషన్‌లు కోరబడుతున్నవి. కొటేషన్ 09.08.2024న లేదా ముందు మ.3.00గం. వరకు స్వీకరించబడి మరియు అదే రోజు మ.3.30గం. వద్ద తెరవబడును. ఇతర వివరాలు కార్యాలయ వేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి పొందవచ్చును. క్ర.సం.1. ఐటమ్‌ల వివరణ: WALLS కు ఇన్‌ఛార్జ్ ఇంజనీర్ వారి నిర్దేశం ప్రకారం GHMC LBనగర్ జోన్ అన్ని సర్కిల్స్‌లో గోదలు మేజర్ రోడ్ జంక్షన్/స్టైఓవర్/అండర్ పాస్ యొక్క సుందరీకరణ విషయానికి సంబంధించి భావనాత్మకమైన కళాత్మక పెయింటింగ్‌తో డిజైనింగ్ మరియు నిర్వహణ కలుపుకొని కోటేషన్‌తో మరియు బయట రెండు కోటేల యొక్క ఎమల్షన్ ఏషియన్/సమాన బ్రాండ్ పెయింట్. ఎఎక్స్ అల్లిమా/ఫేమ్ లేదా మెలోటే స్ప్రే క్యాన్‌లు లేబర్ ఛార్జీలు/స్కాఫోల్డింగ్ ఫిక్సింగ్ మరియు తొలగింపు, ట్రాఫిక్ తరలింపు వగైరా పూర్తిగా. 2. సీలింగ్స్‌కు ఇన్‌ఛార్జి ఇంజనీర్ వారి నిర్దేశం ప్రకారం GHMC LB నగర్ జోన్ అన్ని సర్కిల్స్‌లో మేజర్ రోడ్ జంక్షన్ సీలింగ్స్/స్టైఓవర్/అండర్ పాస్ యొక్క సుందరీకరణ విషయానికి సంబంధించి భావనాత్మకమైన కళాత్మక పెయింటింగ్‌తో డిజైనింగ్, నిర్వహణ కలుపుకొని బేస్ కోట్‌తో మరియు బయట రెండు కోటేల యొక్క ఎమల్షన్ ఏషియన్/సమాన బ్రాండ్ పెయింట్ ఎఎక్స్ అల్లిమా/ఫేమ్ లేదా మెలోటొస్ప్రే క్యాన్‌లు లేబర్ ఛార్జీలు, స్కాఫోల్డింగ్ ఫిక్సింగ్ మరియు తొలగింపు, ట్రాఫిక్ తరలింపు వగైరా పూర్తిగా పరిమాణం- యూనిట్ Sft సొమ్ము:-. నియమ నిబంధనలు : 1. 09.08.2024న లేదా ముందు మ.3.00గం. వరకు కొటేషన్‌లు స్వీకరించవలెను మరియు వాటిని మ.3.30గం. వద్ద GHMC, హయత్‌నగర్, సర్కిల్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో మ.3.30గం. వద్ద తెరవబడును. 2. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ వారు ఏ కారణం చెప్పవలసిన అవసరం లేకుండానే కొటేషన్‌లను రద్దు చేసే హక్కు వారికి రిజర్వ్ అయివున్నది. సంబంధిత అధికారి చిరునామా : శ్రీ రమేష్ బాబు. కె. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC, హైదరాబాద్.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC.

DIPR.No.2657-PP/CL/Advt/1/2024-25 తేది: 08.08.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
డివిజన్ నం-19, SLPZ, GHMC, యూసుఫ్‌గూడ, హైదరాబాద్
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం. 14/EE/D/IV-19/SLPZ/GHMC/2024-25, తేది: 07.08.2024

పనుల సంఖ్య: 6 నెం. సివిల్ పనులు, అంచనా విలువ రూ.లక్షలలో : 33.30, డౌన్‌లోడ్ ప్రారంభ తేది/ముగింపు తేది మరియు సమయము: 09.08.2024న మ.2.00గం.లు, 16.08.2024న మ.2.00గం.ల వరకు మాత్రమే. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-19, GHMC, శ్రీ యు.రాజ్‌కుమార్, 99635-50654. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, (SLPZ), GHMC.

DIPR.No.2674-PP/CL/Advt/1/2024-25 తేది: 08.08.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

లేఖ నం. 11/GHMC/MPT-23/EE/2024-2025. తేది: 07.08.2024

1) మూసాపేట సర్కిల్-23లో కొన్ని పనులు నిర్వర్తించడానికి క్రింద పేర్కొన్న ఐటమ్‌ల జాబితా కొరకు కొటేషన్‌లు అవసరమై వున్నవి. క్ర.సం.1. వివరణ : రాయల్ ఎనామిల్ పెయింట్ స్ప్రోల్స్ విషయం మరియు యాంటీ కార్రొసేషన్‌తో పెయింటింగ్ సరఫరా చేయుట (ఇలస్ట్రేటివ్ గ్రాఫిటి పని) లేబర్ మరియు స్కాఫోల్డింగ్ ఛార్జీలు, మెటీరియల్ ఛార్జీలు కలుపుకొని మరియు 2 సంవత్సరాల పోషణ. ఎ) 6 మీటర్‌లు పైన. బి) 6 మీటర్‌లు కింద. సి) పైకప్పు. పరిమాణం : SFT చొప్పున. గమనిక: i) వివరమైన షెడ్యూల్ ఐటమ్‌ల ఐ జాబితాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జనతానగర్, మూసాపేట-500018 కార్యాలయం నుండి 12.08.2024 ఉ.11.00గం. ముందు సేకరించుకొనవలెను. ii) ఉత్పత్తిదారులు/సరఫరాదారులు/సంస్థలు/ఏజెన్సీలు వారి సీల్డు కొటేషన్‌లను 12.08.2024న లేదా సా.4.00గం. వరకు ముందు సంస్థ/ఏజెన్సీ లెటర్ హెడ్‌పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట, సర్కిల్-23, GHMC వారి కార్యాలయంలో దాఖలు చేయవలెను మరియు దానిని మెయిల్ (eec23.ghmc@gmail.com) ద్వారా కోటెడ్ ఐటమ్ యొక్క పూర్తి స్పెసిఫికేషన్‌తో పంపవలెను. iii) కోటెడ్ రేట్‌పై GST 18% అదనంగా వుంటుంది. iv) లెటర్ ప్యాడ్‌పై GST నం.తప్పక పేర్కొనవలెను.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట సర్కిల్-23, GHMC,

DIPR.No.2668-PP/CL/Advt/1/2024-25 తేది: 08.08.2024

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD - 2, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad -500001, AT: HYDERABAD

Case No.O. A.No. 57 of 2024

Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-ule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:
Union Bank of India
(Formerly Corporation Bank)
Rayadurg Branch, RAYADURG-515865
Ananthapuram District, AP
rep. by it's Branch Manager ...Applicant
Vs.
Patil Praveen Kumar Reddy & 2 others
.....Defendants

Summons/ substituted service by way of Paper Publication for showing cause as to why the Relief prayed for should not be granted

To
1. Mr. PATIL PRAVEEN KUMAR REDDY
S/o. Mr. P. Narayana Reddy, H.No.2-19-A, OC Colony, Gramadatla, Rayadurg-515865, Ananthapuram District, AP-
C: 9986390876
2. Mr. PATIL PRATHAP REDDY
S/o. Mr. P. Narayana Reddy, H.No.2-19-A, OC Colony, Gramadatla, Raydurg-515863, Ananthapuram District, A.P.

Whereas the OA No. 57 of 2024 was listed before the Hon'ble Presiding Officer on 11.01.2024

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.33,28,101/-

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -

(i)to show cause within thirty days of the service summons as to why the reliefs prayed for should not be granted;

(ii)to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii)you are restrained from dealing with or disposing or secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application

డివిజన్ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ ఆమ్రపాలికి కార్పొరేటర్ వినతి

కమిషనర్ ఆమ్రపాలికి వినతి పత్రం అందజేస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: డివిజన్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే రాజాసింగ్, నగర కార్పొరేటర్లతో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని కలిసి డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను వివరించి ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు. జలమండలిఅధికారులు డ్రైనేజీలైన్ తవ్వి పనులు పూర్తయిన తర్వాత రోడ్డు మరమ్మత్తులు చేయకుండా వదిలేశారని, శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. బాక్స్ డ్రైనేజీలైన్ గత సంవత్సరంలో ప్రారంభించి పనులు సగంలోనే అర్ధాంతరంగా వదిలేశారని, దిగువన దాదాపు 9 కాలనీలకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డివిజన్లో పారిశుద్ధ్య విభాగం సిబ్బందిని పెంచాలని కోరారు. శివమ్మనగర్, శ్రీశివశంకర్‌కాలనీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని కోరారు.

గడ్డిఅన్నారంలో స్వచ్ఛదనం పచ్చదనం

ఎల్.బి.నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: నాళాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చొరవ చూపాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ త్యాగరాజనగర్‌కాలనీలో నాలా పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఏఈ రూప, ఈఈ శ్రీనివాస్, డిఈ విజయ్, వర్క్‌ఇన్స్పెక్టర్ వెంకటేష్, కాలనీ అధ్యక్షులు మురళి, కోశాధికారి శ్రవణ్, బీజేపీ డివిజన్ ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, రాంరెడ్డి, రఘునందన్‌జోషి, టీంకు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కోట్ల శ్రీనివాస్

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కోట్ల శ్రీనివాస్

సైదాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ అన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యపరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రజలంతా ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటితో దోమలు వ్యాప్తి చెందే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైరల్ జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కామినేని వైద్యులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కామినేని వైద్యులు

మన్సూరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త : వర్షాలు మొదలైనతర్వాత గత రెండు మూడు వారాలుగా వైరల్ జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని గతంలో పిల్లలకు మాత్రమే వచ్చేవని ఇప్పుడు పెద్దలకూ వస్తున్నాయానీ చికన్ గున్యా, డెంగీలతోపాటు వైరల్ సమస్యలూ వస్తున్నాయని వీటి నుంచి కాపాడుకోవాలంటే వ్యక్తిగత శుభ్రత చాలా ముఖ్యమని కామినేని ఆస్పత్రి కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా బయటి ఆహారం తీసుకోవడం మానేయాలని, పళ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగిన తర్వాతే తీసుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వైరల్ జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని అది ఏ రకం వైరస్ అన్న విషయం తెలుసుకోవడం చాలా ప్రధానమని ఇందుకు వైరాలజీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రధానంగా రెటోవైరస్, నోరోవైరస్ అనే రెండురకాలు ప్రధానంగా కనిపిస్తున్నాయానీ తగిన పరీక్షలు చేసినప్పుడే అది డెంగీనా, చికన్ గున్యానా, లేక వైరల్ జ్వరమా అనేది తెలుస్తుందన్నారు. వీటిలో మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ జ్వరాలకు త్వరగా వ్యాప్తిచెందే లక్షణాలు ఉంటాయానీ కుటుంబంలో ఒకరికి వస్తే, వారి నుంచి అందరికీ వస్తుందని తప్పనిసరిగా మాస్కు ధరించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతలను ప్రోత్సహించాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

ఆరోగ్య కేంద్రంలో మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, ఆగస్టు 8 ప్రభాతవార్త: మూసారాంబాగ్ డివిజన్‌లోని శాలివాహన నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిహెచ్ఎంసి విభాగం కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలను పంపిణీ చేయడంతోపాటు ఆసుపత్రి ఆవరణలో జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి చెత్త, చెదారాలను తొలగింపచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా పట్టణప్రాంతాల్లో పచ్చదనం, పరిశుభ్రతలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది మురళి, కృష్ణ, గున్నప్ప, డాక్టర్ తరుణ్, ముజిబ్, స్థానికులు యాదగిరి సురేందర్, వెంకట్‌రెడ్డి, సందీప్, మధు, నరేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొనసాగుతున్న శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్

సైదాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: కర్మన్‌ఘాట్‌లో శ్రీ పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 6వ తేదీ మంగళవారం ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా గురువారం రుద్రహోమం, సర్వసూక్తహోమం, సుదర్శన హోమం, మూల విరాట్‌కు శతవిధ మూలికలతో మహాస్నపనం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

రామంతాపూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ సత్యనగర్‌లో గురువారం ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా బిపి, జబ ఇఆర్పీఎస్, ఈసిటి, వెయిట్ చెకింగ్, టుడి ఎకో తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు తమ వంతు సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కృష్ణారెడ్డి, మహేందర్, శంకర్, సాగర్, వెంకటాచారి, సోమయ్య, సతీష్, రమేష్, ధనుంజయ్, సోమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయానికి భూమి పూజ

ఎల్.బి.నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: నాగోల్ డివిజన్ బండ్లగూడలోని వినాయకనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మగుడి భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పాల్గొని దేవాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. దేవాలయం నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కమిటీ సబ్యులను కోరారు. దేవాలయం నిర్మాణానికి 50 బస్తాల సిమెంట్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల బాలమ్మ నరహరి, రఘు, నూనె శివశంకర్, రాఘేంద్రర, బాబుచారి, మధు, దమయంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ డివిజన్ సమస్యలపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి వినతి

రామంతాపూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బందారు శ్రీవాణి గురువారం గ్రేటర్ కమిషనర్ అమ్రపాలిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటి హాల్స్ నిర్మించేందుకు నిధులు ఇవ్వాలని కోరారు. డివిజన్‌లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. దీనిపై గ్రేటర్ కమిషనర్ అమ్రపాలి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలోనే డివిజన్‌లో పర్యటిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఉప్పల్ సర్కిల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

ఉప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో గురువారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసి అంజనేయులు, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, టౌన్ ప్లానింగ్ ఎసిపి వెంకటరమణ, ఎఎంసి శ్రీనివాస్, ఇతర అధికారుల ఆధ్వర్యంలో అమ్మవారికి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయంలో ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఇ చందన, డిఇలు నిఖిల్‌రెడ్డి, నాగమణి, ఎఇలు రాజ్‌కుమార్, శ్వేతశ్రీ, సాయికిరణ్, రాజు, రవి, సునీల్, శ్రీధర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో దోమల నివారణకు చర్యలు

ఉప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ పరిధిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కార్పొరేటర్ మందముల రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 3వ రోజు ఉప్పల్ శాంతినగర్‌లో దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్‌పరిధిలో ప్రత్యేక పాగింగ్ నిర్వహణతోపాటు, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో 5 రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.

ప్రజలకు ఇబ్బందులు నాలా పూడిక తీత పనులు : కార్పొరేటర్ రాగుల

నాలా పూడికతీత పనులను సిబ్బందిచే తీయించిన కార్పొరేటర్ రాగుల

వనస్థలిపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త: స్వచ్ఛదనం పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్యనగర్ కాలనీలో ఉన్న నాలాలో పూడికతీతను సిబ్బందితో తీయించడం జరిగిందని కార్పొరేటర్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నాలాలో ఉన్నటువంటి పూడికను తీయించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ జాకీయా సుల్తాన్, విభాగం ఇఇ కార్తీక్, ఏఈ ప్రజ్ఞ, జిహెచ్ంఎసి సిబ్బందితోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం..పచ్చదనంలో భాగంగా లింగోజిగూడలో నాలాల క్లీనింగ్

సైదాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం..పచ్చదనంలో భాగంగా నాల్గవ రోజు గురువారంనలింగోజిగూడ డివిజన్ అల్తాఫ్‌నగర్‌లో నాలాల క్లీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నాలాల్లో చెత్తచెదారాన్ని వేయవద్దని ప్రజలకు సూచించారు. అదేవిధంగా నాలాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసి జకియా సుల్తానా, ఎస్ఇ అశోక్‌రెడ్డి, డిఇ వెంకటేషం, అశ్విని, మహేశ్వరి, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

సీజినల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తుర్కయంజాల్, ఆగస్టు 8 ప్రభాతవార్త: తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. 4 వ రోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అన్నీ వార్డులలో జరగుతున్న ఫీవర్ సర్వేతోపాటు వీధి కుక్కల నియంత్రణ అవగాహన కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సంధర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వైద్య, వెటర్నరీ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూసుకుంటామని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వనమహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలలో వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్ఓ శ్రీనివాసులు, డిఇ సత్యనారాయణ, ఎఇ బిక్షపతి, ఎస్ఐ ప్రవీణ్, ఇఇ హరీష్, ఆర్‌పిలు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

కమిషనర్ అమ్రపాలికి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ చేతన తదితరులు

ఉప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కార్పొరేటర్ కక్కిరేణి చేతన గురువారం గ్రేటర్ కమిషనర్ అమ్రపాలిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమం ఫోటోలకే పరిమితమైందని దీని వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని విన్నవించారు. డివిజన్‌లో గత మూడు సంవత్సరాలుగా ఎన్నో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పటి వరకు నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, వారికి మౌళిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. డివిజన్‌లో కుక్కల బెడద, దోమల బెడద ఉందని, సమస్యలను పరిష్కరించాలని ఆమె విన్నవించారు. దీనిపై కమిషనర్ అమ్రపాలి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఆరు గ్యారంటీల దరఖాస్తుదారులకు శుభవార్త

మల్కాజిగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకొన్న తర్వాత కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు మిస్సింగ్ కావడంతో నష్టపోయిన ప్రజలకోసం, సవరణ సమయంతో సాఫ్ట్‌వేర్‌ను ఓపెన్ చేసి డేటాను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి (ఇది వరకు అప్లై చేసిన కాగితం ఉండాలి) ఇప్పుడు వారికీ పథకాలు వర్తించేలా చేయాలని, ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారికీ ఆదేశాలు ఇవ్వాలని జి.హెచ్.ఎం.సి కమిషనర్ ఆమ్రపాలి ని కలిసి వివరించారు. అప్లై చేసిన తర్వాత కూడా ఆన్‌లైన్‌లో వారి వివరాలు లేక పోవడం వల్ల అనేక మంది పథకాలు రాక నష్టపోతున్నారన్నారు. వెంటనే స్పందించిన కమీషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : ఛైర్మన్ రామకోటేశ్వరరావు

నాగదేవత విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న ఛైర్మన్ రామకోటేశ్వరరావు తదితరులు

మలక్‌పేట, ఆగస్టు 8 ప్రభాతవార్త: మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని షిర్డీ సాయిబాబా ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆలయ ఛైర్మన్ వేమూరి రాంకోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆలయ ఛైర్మన్ ఆధ్వర్యంలో నాగదేవత విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిత్యం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 9వ తేదీ శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట ఉత్సవాల కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్, ఆలయ ట్రస్టీలు చెగిరెడ్డి మదన్, ద్వారక్, ముప్పిడి శ్రీనివాస్, తులసి నరేందర్, అశోక్, బాబు శ్రీనివాస్, చీపురు రాజారావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శారీర ధారుఢ్యానికి కరాటే దోహదపడుతుంది

విజేతలను అభినందిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీఫ్ కోచ్ విశ్వనాథ్, నవీన్

కుషాయిగూడ, ఆగస్టు 8, ప్రభాతవార్త : కరాటే మూలంగా విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం పెంపొందుతుందని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చీఫ్ కోచ్ బోడా విశ్వనాథ్, కోచ్ కే నవీన్ లు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ ఎస్పీ కాలనీ మీర్పేట్ చెందిన వైష్ణవి హై స్కూల్ విద్యార్థులు నకిరేకల్ లో జరిగిన కరాటే జిల్లా స్థాయి పోటీల్లో మొదటి విజేతలుగా స్థానం పొందిన సందర్భంగా ఎస్పీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కరాటే ద్వారా ఆత్మ సంరక్షణ పొందగలుగుతారన్నారు. ముఖ్యంగా బాలికలు కరాటే నేర్చుకుని తమను తాము సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీకాంత్, ఉదయ్, సాయికృష్ణ, నితీష్‌లు గోల్డ్ మెడల్ సాధించగా, రిత్విక్ సిల్వర్ మెడల్, ఉదయ సాయి కృష్ణ, మహమ్మద్ జై జాన్, విజయ్ కుమార్, దైవ జస్సికా, చార్లెస్ జాయ్, ధనుష్, నిఖిల్ నాయుడు, సాంసన్ లు బ్రౌన్ మెడల్స్ సాధించారు.

డివిజన్‌లో డ్రైనేజ్ సమస్య లేకుండా చర్యలు : కార్పొరేటర్ సుజాతనాయక్

నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాత, ఎఇ హేమునాయక్

వనస్థలిపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త: హస్తినాపురం డివిజన్‌లో డ్రైనేజ్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీలో డ్రైనేజీల్లో పూడికతీత పనులను, పోచమ్మ గడ్డలో సిఆర్ఎంపీ నిధుల ద్వారా చేపడుతున్న నాలా పనులను ఏఈ హేమునాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీల్లో పూడికతీతను సక్రమంగా చేపట్టాలని వర్షాలకు ఎక్కడ డ్రైనేజీ పొంగి పొర్లకుండా చూడాలని అధికారులను ఆదేశించారు సిఆర్ఎంపీ నిధుల ద్వారా చేపడుతున్న పనులను నాణ్యతప్రమాణాలతో చేపట్టాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్ జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ హేమునాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో నూతన వాటర్ సంపు ప్రారంభం : పిటి శంకర్‌ముదిరాజ్



శ్రీనివాస్, ఎఇ రఘువీర్‌లను సన్మానిస్తున్న పిటి శంకర్‌ముదిరాజ్ తదితరులు

మలక్‌పేట, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఓల్డ్ మలక్‌పేట శ్రీ పోచమ్మ దేవాలయలో నూతనంగా నిర్మించిన వాటర్ సంపు, సింటెక్స్ ట్యాంక్, ఎలక్ట్రిక్ వర్క్ తదితర పనులను ఆలయ కమిటీ సభ్యులు పిటి శంకర్‌ముదిరాజ్ తులసి సురేష్ కుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ వార్డుకమిటీ సభ్యుడు శ్రీనివాస్, ఎఇ రఘువీర్‌లతో కలిసి ప్రారంభించారు. ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే అహ్మద్ బలాల రూ. 2.90 లక్షల నిధులు కేటాయించారని, ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్ షఫీ ద్వారా సమకూర్చడం జరిగిందని వివరించారు. ఆలయ కమిటీ తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యనారాయణ, టిన్నుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

నాలా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి : చింతల

నాలా పనులను పరిశీలిస్తున్న చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్

ఎల్.బి.నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: నాలాలపరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ వెంకటరమణకాలనీలో స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా గురువారం నాళాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించగా కార్పొరేటర్ ఆయా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో నాలాల పరిశుభ్రత పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పారిశుద్ధ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్‌యాదవ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా మధు ఎన్నిక

హయత్‌నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన తైలి మధు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు సీపీఐ మండల పార్టీ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలో మధుతో పాటు మరో ఇద్దరు సభ్యులను ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి సంఘంతో పాటు పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

10 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగ : జిల్లా బిజెపి అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

సైదాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి తెలిపారు.